RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 282
ఆదివారం, సెప్టెంబర్ 27, 2026 , పేజీలు - 4 వెల : 2/-

మంచిమాట

మనం ఆనందంగా ఉన్న సమయంలో
మనతో కలసి నవ్విన మనిషిని
మర్చిపోవచ్చు, కానీ కష్టకాలంలో
మనతో కలసి ఏడ్చిన మనిషిని మాత్రం
ఎప్పటికీ మర్చిపోకూడదు.

పక్కాప్లాన్‌తో ప్రశాంతంగా గణపతుల

నిమజ్జన ప్రక్రియ



హైదరాబాద్, సెప్టెంబర్ 26 : గణనాథుల విగ్రహాల నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. నిమజ్జనం ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. మరో గంటలో నిమజ్జనం ప్రక్రియ పూర్తి అవుతోందని భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్, బషీర్‌భాగ్ ఫ్లై ఓవర్లను ఇప్పటికే సామాన్య వాహనదారుల కోసం అందుబాటు లోకి తీసుకువచ్చామని వెల్లడించారు.అందువల్లే నిమజ్జన ప్రక్రియ ఆలస్యం..ఈసారి టస్కర్లు, లారీలు అక్కడక్కడా బ్రేక్ డౌన్ అయ్యాయని సీపీ సజ్జనార్ వివరించారు. గణేశ్ విగ్రహాలు మండపాల నుంచి ఆలస్యంగా బయలుదేరాయని చెప్పుకొచ్చారు. అందువల్లే నిమజ్జన ప్రక్రియ ఆలస్యం అవుతోందని అన్నారు. ప్రస్తుతం నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని చెప్పారు. మరో 150 వినాయకుల విగ్రహాలు నిమజ్జనం అవుతాయని భావిస్తున్నామని అన్నారు. బషీర్‌భాగ్ లిబర్టీ వద్ద ట్రాఫిక్ సమస్యను గుర్తించామని చెప్పారు. తమ సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారని వెల్లడించారు.గత రెండు నెలల నుంచి ఓ ప్లాన్‌తో పనిచేశాం..ఈరోజు ట్యాంక్‌బండ్ దగ్గర వెహికల్ బ్రేక్ డౌన్ అయిందని సజ్జనార్ చెప్పారు. గత రెండు నెలల నుంచి ఓ ప్లాన్‌తో పోలీసులు నిమజ్జన ప్రక్రియం కోసం పనిచేశారని అన్నారు. గణేశ్ ఉత్సవ కమిటీల ఆర్గనైజేషన్‌తో మాట్లాడి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడంతో ప్రశాంతంగా నిమజ్జనం ప్రక్రియ పూర్తి అవుతోందని అన్నారు. లంబోదరుడి నిమజ్జనాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన హైదరాబాద్ పోలీస్ సిబ్బందిని పేరుపేరునా సీపీ సజ్జనార్ అభినందించారు.

'కాంగ్రెస్ లక్ష్యమేంటో బయటపడింది'..

రేవంత్ 'గాంధీ పరివార్'పై బీజేపీ ఫైర్

- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శలు
- కాంగ్రెస్ లక్ష్యం గాంధీ కుటుంబాన్ని అధికారంలోకి తేవడమేనని ఆరోపణ
- రేవంత్ వ్యాఖ్యల వీడియోను 'ఎక్స్'లో పంచుకున్న భండారీ
- ఎమర్జెన్సీ, 1984 అల్లర్ల వంటి అంశాల ప్రస్తావన
- నిలంబూర్‌లో బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకుంటూ రేవంత్ వ్యాఖ్యలు



హైదరాబాద్:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన 'గాంధీ పరివార్-సంఘ్ పరివార్' వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న రాజకీయ పోరు ఈ రెండు పరివార్ల మధ్యేనని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను భండారీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. రేవంత్ 'గాంధీ పరివార్' కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.'కాంగ్రెస్ లక్ష్యం అదే' అంటూ ఆరోపణరేవంత్ వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయ లక్ష్యాన్ని బయటపెట్టాయని భండారీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం గాంధీ కుటుంబాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాల కంటే కుటుంబ రాజకీయాలకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.గాంధీ-వాద్రా కుటుంబ పాలన అంటూ విమర్శలు గుప్పించిన భండారీ పలు చారిత్రక, రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లు, 26/11 ముంబయి ఉగ్రదాడుల సమయంలో భారత స్పందన వంటి అంశాలను ఆయన గుర్తుచేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం, దేశ ఆర్థిక పరిస్థితి, పేదరికం వంటి అంశాలపైనా వ్యాఖ్యలు చేశారు.అసలు రేవంత్ ఏం అన్నారు'గాంధీ పరివార్', 'సంఘ్ పరివార్' మధ్య పోరు జరుగుతోందని అన్నారు. గాంధీ కుటుంబానికి చెందిన పలువురు దేశం కోసం త్యాగాలు చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే తనకు మిగిలిన రాజకీయ లక్ష్యమని కూడా చెప్పారు.

కాంగ్రెస్ పాలనపై

ప్రజల్లో అసంతృప్తి



హైదరాబాద్:సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు.తెలంగాణ భవన్‌లో శనివారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అన్నారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అన్నారు. కానీ పరిస్థితి 'అన్న వస్తానికి పోతే ఉన్న వస్తం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు.2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

తెలంగాణలో టెట్ ఫలితాలు విడుదల..

70.07 శాతం ఉత్తీర్ణత



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన టీజీటెట్-ఇన్‌సర్వీస్ టీచర్స్-2026 ఫలితాలు విడుదలయ్యాయి. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీటెట్ ఛైర్‌పర్సన్ శనివారం ఫలితాలను విడుదల చేశారు.జులై 21న విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించారు. మూడు విడతల్లో ఆన్‌లైన్ పరీక్షలు జరిగాయి. మొత్తం 24,986 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 22,477 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 15,749 మంది అర్హత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా 70.07 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పేపర్-1లో 4,942 మంది పరీక్షకు హాజరుకాగా.. 3,398 మంది (68.76%) అర్హత సాధించారు.పేపర్-2 గణితం, సైన్స్ విభాగంలో 9,131 మంది పరీక్ష రాశారు. వీరిలో 6,720 మంది (73.60%) ఉత్తీర్ణులయ్యారు.పేపర్-2 సోషల్ స్టడీస్‌లో 8,404 మంది పరీక్షకు హాజరుకాగా.. 5,631 మంది (67%) అర్హత సాధించారు.అభ్యర్థులు తమ ఫలితాలతో పాటు మార్కుల వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సమీపంలోని మీ-సేవ కేంద్రాల్లోనూ మార్కుల వివరాలను పొందవచ్చని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం నా ఫాంహౌస్

కబ్జా భూమి కాదు



హైదరాబాద్:

ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో తాము నిలవబోతున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్ప ష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున అధికారికంగా అభ్యర్థిని బరిలోకి దించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఇదే సమయంలో ఫిరా యింపు రాజకీయాలపై మండిపడిన ఆమె... ఒక పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి, వేరే పార్టీలోకి వెళ్లి ఎంపీగా పోటీ చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని దానం నాగేందర్ తీరును పరోక్షంగా తప్పుబట్టారు. ఇక కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణపై స్పందిస్తూ... కేవలం క్లరికల్ తప్పుల పేరుతో బీజేపీని ప్రసన్నం చేసుకునేలా ఈ కుట్ర జరుగుతోందన్న చర్చ ప్రజల్లో నడుస్తో ందని ఆమె ఆరోపించారు.ఆదిలాబాద్ రిమ్స్‌లో వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని, ప్రభుత్వం వాటిని తక్షణమే చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. నిమ్స్, నీలోఫర్ వంటి పెద్ద ఆసుపత్రులలో మంత్రులు స్వయంగా ఫోన్ చేసినా బెడ్లు దొరకని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 11 రకాల ఆరోగ్య పథకాలకు కనీస బడ్జెట్ కేటాయించలేదని, ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా ఇప్పటివరకు ఓట్లు తొలగిస్తున్నారనే విమర్శ లున్నాయని, విడుదల చేయలేదని దుయ్యబట్టారు.

తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి

ఐలమ్మ నిలువెత్తు రూపం

- చాకలి ఐలమ్మ 131వ జయంతి
- ఘన నివాళి అర్పించిన కేసీఆర్
- నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించిన వీరవనిత అని కేసీఆర్ కితాబు
- ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శనీయమని వ్యాఖ్య



హైదరాబాద్,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ... తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఆమె నిలువెత్తు రూపమని కొనియాడారు. నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించి, రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆమె ప్రపంచానికి చాటిచ్చారని పేర్కొన్నారు. కేవలం భూస్వాములను వ్యతిరేకించడమే కాకుండా, అప్పట్లోనే చట్టాల పరిధిలో కోర్టుల ద్వారా న్యాయం పొంది ఆమె ప్రజాస్వామిక నిబద్ధతను చాటుకున్నారని కేసీఆర్ గుర్తుచేశారు. ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఎప్పుడూ ఆదర్శనీయమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె స్ఫూర్తి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. తాను చేపట్టిన శాంతియుత మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆమె పోరాట స్ఫూర్తి అంతర్భాగంగా ఉందన్నారు. చాకలి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని కేసీఆర్ వెల్లడించారు.

దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు పెట్టడం సరికాదు



జగిత్యాల, సెప్టెంబర్ 26 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు పెట్టడమెంటని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ విష సంస్కృతినే అని చెప్పారు. హైదరాబాద్ సంస్కృతి జగిత్యాలకు కూడా పాకిందని తెలిపారు. వినాయకుడి దగ్గర శివపార్వతుల పాటలు పెట్టాలని సూచించారు.కనీసం గణేశ్ వాహనం ఎలుక గురించి పాడిన అభ్యంతరం లేదని ఎమ్మెల్యే సంజయ్ చెప్పుకొచ్చారు. రాజకీయ నేతల పాటలు పెడితే పోలీసులు జోక్యం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. దేవుడి పాటల విషయంలో రాజకీయాలు వద్దని చెప్పారు. 'నేను రేవంత్‌రెడ్డితో కలిసి పని చేస్తున్నా.. అంత మాత్రానా జై రేవంత్‌రెడ్డి' అని అనాల్సిన పని లేదని

మత్స్యకారులకు ఉచితంగా 50 కిలోల బియ్యం



అమరావతి, సెప్టెంబర్ 26రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో వరద పరిస్థితిపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో చేపట్టిన పునరావాస చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. వేటకు వెళ్లలేకపోయిన మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.వరద జలాలను పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునేందుకు పులిచింతల దిగువన, ప్రకాశం బ్యారేజీకి ఎగువన బ్యారేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గతంలో చేసిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో వరద పరిస్థితులపై సీఎస్ సాయిప్రసాద్ సహా ఉన్నతాధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ఐదు రోజులుగా సముద్రంలో వేటకు వెళ్లలేకపోయిన మత్స్యకార కుటుంబాలకు ఉచితంగా 50 కిలోల బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. నీటిని రిజర్వాయర్‌లోకి తరలించాలి: ఉత్తరాంధ్రలో నదీ ప్రవాహాలు, ముంపు పరిస్థితిని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ముంపు ప్రాంతాల్లో చేపడుతున్న పునరావాస చర్యలను అధికారులు సీఎంకు తెలిపారు. హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించే ప్రక్రియను వేగవంతం చేసి, పనులు పూర్తి చేసి వంశధార నీటిని రిజర్వాయర్‌లోకి తరలించాలని ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులను చంద్రబాబు ఆదేశించారు. వివిధ జిల్లాల్లో రిజర్వాయర్లను నింపేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.

చేగుంటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
ఉచిత వైద్య శిబిరం



చేగుంట, సెప్టెంబర్ 26 మెదక్ టుడే న్యూస్:
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో, ఐ కే ఎస్ కేర్ ఫౌండేషన్ సహకారంతో మండల లోని కన్యారం రాంపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం ఉచిత దంత, రక్తహీనత పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 155 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దంత సమస్యలు ఉన్న విద్యార్థులకు వైద్యులు పరీక్షలు చేసి తగిన సూచనలు, చికిత్స అందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం అధ్యక్షత వహించగా, జోన్ చైర్ పర్సన్ గార్డాస్ మనోహర్ రావు, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ వంటరి రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాద్ ఐ కే ఎస్ కేర్ ఫౌండేషన్ కు చెందిన డాక్టర్ సాయికుమార్ (ఎండీఎస్), డాక్టర్ సృజన, డాక్టర్ నందిని, డాక్టర్ సచిన్, డాక్టర్ విద్య, డాక్టర్ జగదీశ్వరి, డాక్టర్ దిశా, డాక్టర్ అమూల్య కట్రు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ కృపాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పెంటా గౌడ్, జగన్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించి, పేద విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు అంది ంచడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

చేగుంటలో సీసీ రోడ్డు డ్రైనేజీ
నిర్మాణ పనులకు శ్రీకారం



చేగుంట సెప్టెంబర్ 26 మెదక్ టుడే న్యూస్
చేగుంట పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. పట్టణంలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు, వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేలా పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ తెలిపారు. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే గ్రామపంచాయతీ లక్ష్యమని ఆమె తెలిపారు. డ్రైనేజీ నిర్మాణంతో మురుగునీరు, వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం

చేగుంట సెప్టెంబర్ 26 మెదక్ టుడే న్యూస్
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో శనివారం రాంపూర్ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ కరీంనగర్ పాఠశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 25 మొక్కలు నాటారు.ఒక్క మొక్క నాటడం అంటే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమేనని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రాజనకు రామచంద్రం, జోన్ చైర్ పర్సన్ గర్డాస్ మనోహర్ రావు,ఎన్వీరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ వంటరి రామిరెడ్డి, హెడ్మాస్టర్ కృపాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పెంటా గౌడ్, జగన్ పాల్గొన్నారు.



చేగుంటలో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ
జయంతి వేడుకలు



● రజక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు - ముఖ్య అతిథిగా సర్పంచ్ స్రవంతి సతీష్



చేగుంట, సెప్టెంబర్ 26 మెదక్ టుడే న్యూస్
చేగుంట పట్టణ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.

విగ్రహానికి పూలమాల - కేక్ కట్ చేసి నివాళి:
ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ పోరాటంలో ఐలమ్మ పాత్ర చిరస్మరణీయం – సర్పంచ్:
ఈ సందర్భంగా సర్పంచ్ స్రవంతి సతీష్ మాట్లాడుతూ... “దొరల గడీలను గడగడలాడించిన వీరనారి చాకలి ఐలమ్మ. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పోషించిన పాత్ర చిరస్మరణీయం. మహిళల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపిన ఆమె ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, పాలకవర్గ సభ్యులు, రజక సంఘం అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి రవి, సభ్యులు విజయ్, బాలయ్య, సాదుల రాజు, శ్రీధర్, సాయి బాబా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ మెడోస్ కాలనీలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం

● పోటీపడి లడ్డూను రూ. 2.40 లక్షలకు దక్కించుకున్న భార్గవ్ చక్రవర్తి దంపతుల

అమీన్‌పూర్ సెప్టెంబర్ 26:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం,పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరాయి. చివరి రోజు స్వామివారి నిమజ్జన వేడుకలు కాలనీవాసుల ఆటపాటలు, కోలాటాలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అత్యంత వైభవంగా జరిగాయి. నిమజ్జనానికి ముందు నిర్వహించిన గణనాథుడి లడ్డూ ప్రసాదం వేలం పాటలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన ఈ వేలంలో శ్రీమతి, శ్రీ రేణుక--భార్గవ్ చక్రవర్తి దంపతులు అత్యధికంగా రూ. 2,40,000/- చెల్లించి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు.

వెండి నాణేల విజేతలు:
లడ్డూతో పాటు నిర్వహించిన వెండి నాణేల (సిల్వర్ కాయిన్స్) వేలం పాటలో





కాలనీవాసులు విశేష ఆసక్తి చూపారు.
మొదటి వెండి నాణెం: శ్రీనివాసరాజు -- రూ. 55,000/-
రెండో వెండి నాణెం: బోయ ఆంజనేయులు -- రూ. 55,000/-
మూడో వెండి నాణెం: రజిని సుబ్రమణ్యం -- రూ. 45,000/-
నాలుగో వెండి నాణెం: చంద్రశేఖర్ -- రూ. 43,000/-
ఐదో వెండి నాణెం: కృష్ణ జైస్వాల్ -- రూ. 42,000/-
లడ్డూ మరియు వెండి నాణేలను కైవసం చేసుకున్న భక్తులకు అసోసియేషన్ ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, కమిటీ సభ్యులు మాట్లాడుతూ... తొమ్మిది రోజుల పాటు కాలనీవాసులంతా ఒక్కటై ఎంతో భక్తిశ్రద్ధలతో, నిష్ఠతో పూజలు నిర్వహించారని పేర్కొన్నారు. చిన్నారుల నృత్యాలు, భక్తుల కోలాటాలతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. కాలనీవాసుల సహకారంతో లడ్డూ వేలం పాట, లక్కీ డ్రా విజయవంతంగా నిర్వహించి, స్వామివారిని గంగమ్మ ఒడికి సాగనంపుతున్నామని వెల్ల డించారు. ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన కాలనీవాసులకు, కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ, మన్నె మహేష్, ట్రెజరర్ శ్రీనివాసరాజు, జాయింట్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, కాలనీ వాసులు కృష్ణారెడ్డి, భార్గవ చక్రవర్తి, కమలాకర్, కృష్ణ, మధుకర్ రెడ్డి, రాకేష్, మధుసూదన్ రెడ్డి, గంగాధర్, భాను, ప్రకాష్, రంగా, గోపాల్ గౌడ్, నాగరాజు, కాలనీ మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద పాల్గొన్నారు.

అమీన్‌పూర్ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



● శ్రీవాణి నగర్‌లో రూ. 48 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

అమీన్‌పూర్, సెప్టెంబర్ 26:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
అమీన్‌పూర్ పరిధిలోని కాలనీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని శ్రీవాణి నగర్ కాలనీలో రూ. 48 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి, భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా అమీన్‌పూర్‌లో మౌలిక వసతుల కల్పనకు అత్యధిక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, ఆధునిక భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, నిరంతర వీధి దీపాలు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాలు కల్పించే దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు.
నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. స్థానిక సమస్యలేవైనా ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావచ్చని, ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, ఈఈ వెంకటరమణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లతో పాటు శ్రీవాణి నగర్ కాలనీ ప్రతినిధులు దేవేందర్ రెడ్డి, తిరుపతి రాథోడ్, వెంకటేశ్వరరావు, తిరుపతయ్య, శంకర్ రెడ్డి, సతీష్ రెడ్డి, సంతోష్, నందమూరి ప్రసాద్, కాలనీ పెద్దలు, స్థానిక మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇండియన్ స్లోగన్స్ క్రికెట్ టీమ్ ఆధ్వర్యంలో
ఘనంగా గణనాథుడి మహాన్నదానం

● రాజరాజేశ్వరి కాలనీలో వైభవంగా వినాయక ఉత్సవాలు
● సుమారు 1,500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ
● ముఖ్యఅతిథిగా హాజరైన అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

అమీన్‌పూర్, సెప్టెంబర్ 26:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ డివిజన్, రాజరాజేశ్వరి కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంబరాన్నంటాయి. కాలనీలోని 'ఇండియన్ స్లోగన్స్ క్రికెట్ టీమ్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద 13వ రోజు వేడుకల్లో భాగంగా భారీ మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా ఆయన గణనాథుడికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కాలనీ పెద్దలు, ఇండియన్ స్లోగన్స్ క్రికెట్ టీమ్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ మహాన్నదాన కార్యక్రమంలో సుమారు 1200 నుంచి 1500 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ఇండియన్ స్లోగన్స్ క్రికెట్ టీమ్ సభ్యులు, కాలనీవాసులు మాట్లాడుతూ.. కాలనీలోని యువత, పెద్దలు అందరం కలిసికట్టుగా, ఐకమత్యంతో ప్రతి ఏటా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమం అనంతరం స్వామివారి శోభాయాత్రను డప్పు వాయిద్యాలు, కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి శోభాయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ వెంకటరమణ, నందారం రమేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నందారం శ్రీనివాస్ గౌడ్, ఇండియన్ స్లోగన్స్ క్రికెట్ టీమ్ సభ్యులు, లక్ష్మణ్ రెడ్డి, ప్రవీణ్, సంజయ్, ప్రణయ్, రాము గౌడ్, భాస్కర్, సతీష్, కార్తీక్, మోహన్, మురళి, మనోజ్, సాగర్, సంతోష్, వెంకట్, ఆకాష్,ఉత్సవ కమిటీ సభ్యులు, రాజరాజేశ్వరి కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





ఎక్కడ పోయినా దేఖ్ లేంగే అంటుర్రు కేసీఆర్ అంటున్నరు కేటీఆర్

గణేశుల పండుగొచ్చింది.. ఏమైంది.. ఊరూరుకి ఏం నడుస్తుంది.. ఎక్కడ పోయినా ఏ పేరు వినబడుతోంది. దేఖ్ లేంగే అంటుర్రు.. కేసీఆర్ అంటున్నరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి నుంచి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మూడేళ్లు పెద్ద మనిసి కనబడకపోయినా.. కేసీఆర్ బయటకు రా అని కాంగ్రెసోళ్లు అడుగుతా ఉంటరు కదా.. కేసీఆర్ ప్రజల గుండెల్లో భద్రంగా ఉన్నడు అనే మాట. మా పిల్లలే చెప్పారు. ఇవాళ రూ.2 వేలు పెన్షన్ అందుకుంటున్న 46 లక్షల మంది మా తల్లులు, మా పెద్ద మనుషులు కేసీఆర్‌కు రోజూ దీవెన పెడుతున్నరు. 200 రూపాయలుండే కొడుకా కేసీఆర్ రూ.2 వేలు చేసిండు. వీళ్లన్నీ లంగ మాటలు చెప్పిర్రు.. ఏం చేయలేదు. ఇవాళ పాత రూ.2 వేలే వస్తున్నయని ప్రతీ తల్లి, పెద్ద మనిషి కేసీఆర్‌ను ఆశీర్వదిస్తున్నరు. అదేవిధంగా కేసీఆర్ ఇంటింటికీ నల్లా పెట్టి నీళ్లిచ్చిండు. ఆ నీటి బొట్టులో కేసీఆర్ రోజూ మా ఆడబిడ్డలకు కనబడుతున్నడు. మాకు బిందెలు, కుండలు తీసుకొని యుద్ధాలు చేసే పరిస్థితి తప్పించిండు కేసీఆర్.. మా ఇంట్లోకి నీళ్లొస్తున్నయి.. నీటి బొట్టులో కేసీఆర్ ఉన్నడని మా ఆడబిడ్డలు రోజూ ఆశీర్వాదం ఇస్తున్నారని స్పష్టం చేశారు.ఒక ఆడపల్లి పెళ్లి అయితే లక్ష రూపాయలు ఇస్తున్న ఒకేఒక్క నాయకుడు కేసీఆర్ అని వాళ్ల తల్లిదండ్రులు ప్రతీ రోజూ కళ్యాణ లక్ష్మి చెక్కు తీసుకున్నప్పుడల్లా కేసీఆర్‌ను ఒక మేనమామలాగా కేసీఆర్ యాది చేసుకుంటున్నరని కేటీఆర్ గుర్తు చేశారు. అట్లాగే బ్రహ్మాండంగా గోదావరి నీళ్లు తీసుకొచ్చి ఎక్కడ డోర్నకల్, మహబూబాబాద్.. ఎక్కడ గోదావరి.. కేసీఆర్ నీళ్లించని ఎక్కడికక్కడ రైతులు యాది చేసుకుంటున్నరన్నారు.

తెలంగాణ తెగువకు ప్రతీక వీరవనిత ఐలమ్మ



● భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం

పాపన్నపేట,సెప్టెంబర్,26, మెదక్ టుడే న్యూస్:
తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని పాపన్నపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.శనివారం సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకులు నరేందర్ గౌడ్, బి.కొండ రాములు,ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ..అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. అన్యాయాన్ని ఎదిరించి ధైర్యంగా నిలిచిన ఐలమ్మ జీవితం మహిళా లోకానికి, నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురుమూర్తి గౌడ్, గౌస్, సుంకరి శివయ్య, మల్లన్న,నిజం,ప్రసాద్ గౌడ్, రజక సంఘం నాయకులు, గోపాల్ ప్రభు వెంకటేశం సుమన్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ ఫేజ్-1 కాలనీలో ఘనంగా బాల గణేష్ నవరాత్రులు

ముగింపు వేళ మహా అన్నదానం

- ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- దాతృత్వంలో నరసింహ గౌడ్ ఆదర్శప్రాయుడు: ఎమ్మెల్యే ప్రశంసలు
- 3,000 మందికి పైగా అన్నదానం ఏర్పాటు చేసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్





అమీన్‌పూర్, సెప్టెంబర్ 26:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీ ఫేజ్-1లో బాల గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 13వ రోజు స్వామివారి సన్నిధిలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహా అన్నదానానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ సంపూర్ణ దాతృత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నందారం నరసింహ గౌడ్ కలిసి బాల గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని, నందారం నరసింహ గౌడ్‌ను శాలువాలతో సత్కరించి, బాల వినాయకుడి చిత్రపటాన్ని బహూకరించారు. సేవారంగంలో నరసింహ గౌడ్ మరింత ఎదగాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్న వేళ ఓడీఎఫ్ కాలనీలో ఇంతటి బృహత్తర అన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. "ఈ వినాయక చవితి ఉత్సవాల్లోనే దాదాపు 25 నుండి 30 చోట్ల స్వయంగా మహా అన్నదానాలు ఏర్పాటు చేయడం సామాన్య విషయం కాదు. నందారం నరసింహ గౌడ్ సేవా గుణం ఎందరికో ఆదర్శం. గణనాథుని ఆశీస్సులతో వారు రాజకీయంగా, సామాజికంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు భగవంతుని ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. అలాగే తమను సాదరంగా ఆహ్వానించిన కాలనీ వాసులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అడగ్గానే అండగా నిలిచారు: కాలనీవాసుల కృతజ్ఞతలుకాలనీ పెద్దలు, నిర్వాహకులు మాట్లాడుతూ... కాలనీలో అన్నదానం నిర్వహించాలని భావించి నందారం నరసింహ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగానే, ఏమాత్రం ఆలోచించకుండా ఖర్చు మొత్తాన్ని తానే భరిస్తానని హామీ ఇచ్చారని కొనియాడారు. వారి సహకారంతోనే నేడు దాదాపు 2,500 నుండి 3,000 మంది భక్తులకు కడుపునిండా అన్నప్రసాదం అందించగలిగామని తెలిపారు. నిరంతరం ప్రజలకు, కాలనీలకు అండగా నిలుస్తున్న నరసింహ గౌడ్ భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని కాలనీవాసులంతా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నందారం రమేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎన్ ఎన్ జి యువసేన, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ ముఖ్య నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాట పటిమ చిరస్మరణీయం

బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి నాగరాజు

అమీన్‌పూర్, సెప్టెంబర్ 26:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన విప్లవ తేజం వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని బీరంగూడ డివిజన్ పరిధిలోని మండే మార్కెట్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి నాగరాజు ఘనంగా పూలమాల, గజమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి నాగరాజు మాట్లాడుతూ.. నిరంకుశ నిజాం పాలన, భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా నీడన తిరుగుబాటు బావుటా ఎగరేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తన భూమిని, మాన ప్రాణాలను కాపాడుకునేందుకు దొరల గడీలపై తిరగబడిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవ పోరాటానికి ఆమె నిలువెత్తు నిదర్శనమని అన్నారు. బహుజనుల హక్కుల సాధనకు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

బీరంగూడలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- రజక భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే సహకరించాలి: రజక సంఘం నేతలు
- దసరా నాటికి భూమిపూజ చేయాలని విజ్ఞప్తి



అమీన్‌పూర్, సెప్టెంబర్ 26
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, బీరంగూడ డివిజన్ పరిధిలోని మండే మార్కెట్ వద్ద శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారీ చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన తెగువ, పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. మహేష్ మాట్లాడుతూ.. బీరంగూడ పరిధిలో సుమారు 1,000కి పైగా రజక కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. రజకుల ఆత్మగౌరవ ప్రతీకగా, సమాజ సేవా కార్యక్రమాలకు ఒక కమ్యూనిటీ భవనం అవసరమని ఎన్నో ఏళ్లుగా కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ సర్పంచ్‌లు, మాజీ కౌన్సిలర్ల సహకారంతో గతంలో సంఘానికి సుమారు 1,000 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు.

అయితే ఆ సమయంలో ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడం, ఇతర కారణాల వల్ల భవన నిర్మాణ పనులు ముందుకు సాగలేదని వివరించారు. ప్రస్తుతం అందరి సహకారంతో అందులోని 400 గజాల స్థలాన్ని శుభ్రం (లెవలింగ్) చేసుకున్నామని, వచ్చే ఏడాది నాటికి అక్కడ పూర్తిస్థాయి రజక సంఘ భవనాన్ని నిర్మించుకోవాలనే పట్టుదలతో ఉన్నామని చెప్పారు. ఇందుకోసం స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని, వచ్చే దసరా పండుగ నాటికి ఆ స్థలంలో రజక భవన నిర్మాణానికి భూమిపూజ చేయాలని రజక సంఘం సోదరులందరి తరఫున విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి, తమ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాలని ప్రజాప్రతినిధులను, నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో రజక బాంధవులు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డిపేట్‌లో ఘనంగా

'షా షా షవర్మ' హోటల్ ప్రారంభం





- ముఖ్య అతిథులుగా హాజరైన పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్
- నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి: ఎమ్మెల్యే పిలుపు

అమీన్‌పూర్,సెప్టెంబర్ 26:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

బీరంగూడ డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'షా షా షవర్మ' హోటల్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో వ్యాపారాలు, నూతన ఆహార కేంద్రాలు విస్తరించడం ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఆహార ప్రియుల అభిరుచులకు అనుగుణంగా 'షా షా షవర్మ' హోటల్‌లో రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ముఖ్యంగా వంటకాల్లో పరిశుభ్రత, ఆరోగ్య నియమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. కృష్ణారెడ్డిపేట్, బీరంగూడ పరిసర ప్రాంత ప్రజలకు మంచి రుచులను అందించేందుకు 'షా షా షవర్మ' హోటల్ ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. సరసమైన ధరల్లో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, హోటల్ యాజమాన్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

రోజువారీ ఆహారంలో ఫైబర్ కచ్చితంగా

ఉండేలా చూసుకోవాలి ఎందుకంటే



ఆరోగ్యకరమైన ఆహారంలో ప్రొటీన్లు, విటమిన్ల ఎంత ముఖ్యమో ఫైబర్ కూడా అంతే అవసరం. జీర్ణక్రియ సక్రమంగా సాగేందుకు, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించేందుకు ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే చాలామంది రోజువారీ ఆహారంలో తగినంత ఫైబర్‌ను తీసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఒక్క సర్వింగ్‌లోనే దాదాపు 5 గ్రాముల ఫైబర్‌ను అందించే కొన్ని సులభమైన ఆహారాలను ఆహార నిపుణులు సూచిస్తున్నారు. సగం అవకాడో, ఒక యాపిల్, ఒక చిలగడదుంప, రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలు, రెండు టేబుల్‌స్పూన్ల పాప్‌కార్న్ గింజలు వంటి సులభమైన ఆహారాలను తీసుకోవడం వల్ల మనకు తగినంత ఫైబర్ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

యాపిల్‌ను తొక్కతోనే తినాలి..

అలాగే యాపిల్‌ను తొక్కతో తినడం వల్ల మరింత ఫైబర్ లభిస్తుంది. ఇందులో ఉండే పెక్టిన్ మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేసే ప్రీబయోటిక్ పదార్థంగా ఉపయోగపడుతుంది. తొక్కలో కూడా ఫైబర్ ఉండడంతో దానిని తొలగించకుండా తినడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే చిలగడదుంపను తొక్కతోనే ఉడికించడం లేదా కాల్చి తీసుకోవడం ద్వారా ఫైబర్ పొందవచ్చు. ఇది పేగుల ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉండే ఆహారాల్లో ఒకటిగా సూచిస్తారు.

అవిసె గింజలు..

అవిసె గింజలను కూడా రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల తగినంత ఫైబర్ను పొందవచ్చు. రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలను స్వల్పంగా వేయించి, పొడిగా చేసుకుని తీసుకోవడం ద్వారా ప్రీబయోటిక్ ఫైబర్‌తోపాటు ఆరోగ్యకరమైన ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు లభిస్తాయి. మరోవైపు సగం అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు పోషకాలు అధికంగా ఉండే ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియ సక్రమంగా సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల సలాడ్లు లేదా ఇతర ఆహారాల్లో అవకాడోను చేర్చుకోవడం మంచిది.

పాప్‌కార్న్ కూడా..

ఫైబర్ తీసుకోవడం పెంచుకోవాలనుకునే వారికి పాప్‌కార్న్ కూడా ఒక సులభమైన ఎంపికగా సూచిస్తున్నారు. ఇది సంపూర్ణ ధాన్యానికి చెందిన ఆహారం కావడంతో, రెండు టేబుల్‌స్పూన్ల గింజలను గాలితో వేడి చేసి తయారు చేస్తే పెద్ద పరిమాణంలో, కడుపు నిండిన అనుభూతిని కలిగించే చిరుతిండి సిద్ధమవుతుంది. పేగుల్లోని మంచి బ్యాక్టీరియా ఫైబర్‌ను విచ్ఛిన్నం చేసే సమయంలో కొన్ని ఉపయోగకరమైన పదార్థాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి వాపును తగ్గించడంలో, రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

అందుకే ఖరీదైన సప్లిమెంట్లపై ఆధారపడడానికి బదులుగా సహజమైన ఫైబర్ ఉన్న ఆహారాలను రోజువారీ మెనూలో చేర్చుకోవడం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

చేగుంటలో గణేష్ లడ్డూ

రూ.1,25,324కు వేలం



- ఎన్జీవోస్ కాలనీలో శోభాయాత్ర - లడ్డును దక్కించుకున్న అన్నం ఆంజనేయులు

చేగుంట సెప్టెంబర్ 26 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల కేంద్రంలోని ఎన్జీవోస్ కాలనీలో వినాయక చవితి నవరాత్రులఉత్సవాలలో భాగంగా నిర్వహించిన గణేషుని శోభాయాత్ర కనుల పండువగా సాగింది. శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట ఉత్కంఠభరితంగా సాగింది. భక్తులు పోటీపడి వేలం పాడగా చివరకు అన్నం ఆంజనేయులు రూ. 1,25,324/-లకు లడ్డును గెలుచుకున్నారు. లడ్డూ వేలంలో వచ్చిన నగదును ఆలయ అభివృద్ధికి, గణేష్ ఉత్సవ కమిటీకి వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆంజనేయులు కుటుంబానికి లడ్డుని అందజేశారు. భక్తులు జై బోలో గణేష్ మహారాజ్ కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ నెంబర్ సుఖేందర్, కమిటీ సభ్యులు ఎన్జీవోస్ కాలనీ ప్రజలు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు

వారసత్వ సంపదను కాపాడుకుందాం కలెక్టర్ సీహెచ్ ప్రియాంక



మాగనూర్ కృష్ణ : భారత వారసత్వ సంపదను కాపాడుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కృష్ణ మండలం ముడుమాల గ్రామంలో 3,500 సంవత్సరాల నాటి చారిత్రక నిలువురాళ్ల వద్ద శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ముడుమాలలోని నిలువురాళ్లు వేల సంవత్సరాల చరిత్రకు, ఖగోళ పరిజ్ఞానానికి ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఇంతటి విలువైన వారసత్వ సంపద నారాయణపేట జిల్లాలో ఉండటం ప్రతి ఒక్కరూ గర్వించాల్సిన విషయమని పేర్కొన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను పరిరక్షించడంతో పాటు, వాటికి విస్తృత గుర్తింపు తీసుకురావచ్చని వెల్లడించారు. ముడుమాల నిలువురాళ్లకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గోవిందరాజులు , డీపీఆర్వో రషీద్, యంగ్ టూరిజం

అ'ధర'హో : బాలాపూర్ నుంచి శంకర్‌పల్లి దాకా - ఈసారి భారీ ధర పలికిన లడ్డూలు ఇవే!



హైదరాబాద్ : గణేశ్ నవరాత్రుల సందర్భంగా రాష్ట్రంలో పలుచోట్ల నిర్వహించిన లడ్డూ వేలంలో గణపయ్య లడ్డూలు అంచనాలను మించి ధర పలికాయి. బాలాపూర్?తో పాటు వివిధ ప్రాంతాల్లో వినాయక లడ్డూ వేలం పాటలు సందడిగా సాగాయి. పలువురు భక్తులు నువ్వా-నేనా అన్నట్లు పోటీ పడి తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. పాటలో గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకొని సంబురాల్లో మునిగిపోయారు. లడ్డూ ప్రసాదం దక్కితే ఇక సిరిసంపదలకు లోటు లేదంటూ పొంగిపోయారు. రాష్ట్రంలోని పలుచోట్ల నిర్వహించిన వేలం పాటల్లో లడ్డూలు రికార్డు ధర పలికాయి. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.కీర్తి రిచ్?మండ్?లో రూ.1.01 కోట్ల పలికిన లడ్డూరంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కీర్తి రిచ్‌మండ్ గేటెడ్ కమ్యూనిటీ విల్లాస్‌లోని గణేశ్? మండపంలో గణనాథుడి లడ్డూ వేలం మరోసారి రికార్డు ధర పలికింది. ఈ నెల 22న నిర్వహించిన లడ్డూ వేలంలో అదే కమ్యూనిటీకి చెందిన శక్తిమాన్ బృంద సభ్యులు ఏకంగా రూ.1.01 కోట్లకు కైవసం చేసుకున్నారు. కీర్తి రిచ్?మండ్ విల్లాస్‌లో 2016లో మొదటగా లడ్డూ వేలం మొదలైంది. అనంతరం నాలుగేళ్లుగా రికార్డు స్థాయిలో లడ్డూ వేలం కొనసాగుతుండగా, ఈ ఏడాదీ అదే రిపీట్ అయ్యింది. గత ఏడాది ఈ కమ్యూనిటీలోని లడ్డూ రూ.2.31 కోట్లు పలికిన విషయం విధితమే. ప్రతి ఏడాది కమ్యూనిటీకి చెందిన వారంతా 4 గ్రూపులుగా విడిపోయి వేలం పాటలో పాల్గొంటున్నారు.బాలాపూర్ లడ్డూ 'ధర'హాసం

ఏటేటా భక్తుల్లో అంచనాలను పెంచుతూ దేశ విదేశాల్లోని తెలుగు వారిని ఆకర్షించే బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట, ఈ ఏడాది మరింత రసవత్తరంగా సాగింది. ఈసారి నిర్వహించిన వేలం పాటలో రికార్డు స్థాయిలో రూ.39 లక్షలు పలికింది. ఈసారి వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రణీత్ రెడ్డి అనే వ్యక్తి గణేశుడి లడ్డూను దక్కించుకున్నారు. వేలంలో పాల్గొనేందుకు 8 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా, చివరికి ప్రణీత్ రెడ్డిని అదృష్టం వరించింది.కొంపల్లిలో రూ.30.60 లక్షలుప్రసిద్ధ బాలాపూర్ గణపతి లడ్డూ తర్వాత అత్యధిక ధర పలికిన కొంపల్లిలోని పామ్ మెడోస్ విల్లాస్‌లోని గణేశ్ లడ్డూనూ రూ.30.60 లక్షలకు ప్రసాద్ రెడ్డి అనే వ్యక్తి సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోనూ లడ్డూ భారీ ధర పలికింది. లంబోదరుడి లడ్డూను రూ.28 లక్షల 11 వేలకు బండారి శ్రీనివాస్ రెడ్డి దక్కించుకున్నారు. పోటాపోటీగా జరిగిన ఈ వేలంలో తుదివరకు ఏ మాత్రం తగ్గకుండా శ్రీనివాస్ రెడ్డి కైవసం చేసుకున్నారు.సంగారెడ్డిలో రూ.21 లక్షలు పలికిన లడ్డూసంగారెడ్డి చైతన్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంలో రూ.21 లక్షలకు కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి కుటుంబసభ్యులు లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాటలో పాల్గొని పలువురు తమ అదృష్టాన్ని పరీక్షించుకోగా, సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల పక్షాన లడ్డూ పాట పాడినట్లు జగ్గారెడ్డి వర్గీయులు పేర్కొన్నారు.అత్తాపూర్? గణేశుడి లడ్డూ రూ.13 లక్షలుఅత్తాపూర్‌లో గణేశ్ లడ్డూ వేలం హోరాహోరీగా సాగింది. ఓల్డ్ పోచమ్మ ఆలయం వద్ద నవశక్తి భక్త సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేశ్ ఉత్సవాల్లో గుమ్మడి బ్రదర్స్‌కు చెందిన భూపాల్ రెడ్డి రూ.13 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.ఇక్కడా అ'ధర'హోహైదరాబాద్‌లోని హస్తినాపురంలోని అగ్రికల్చర్ కాలనీలో రూ.16.02 లక్షలకు శివనాగేశ్వరరావు అనే భక్తుడు లడ్డూ సొంతం చేసుకున్నాడు. మూసాపేట సేవాలాల్‌నగర్‌లో లడ్డూ రూ.11.50 లక్షలు పలకగా, శంకర్ ?నాయక్? దక్కించుకున్నారు. రంగారెడ్డి జిల్లాలోని శంకర్‌పల్లి సింగాపురంలో గణనాథుడి లడ్డూను రూ.5.22 లక్షలకు జనార్దన్ రెడ్డి సొంతం చేసుకున్నారు.

దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు పెట్టడం సరికాదు: ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల, సెప్టెంబర్ 26 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు పెట్టడమెంటని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ విష సంస్కృతినే అని ధ్వజమెత్తారు. హైదరాబాద్ సంస్కృతి జగిత్యాలకు కూడా పాకిందని తెలిపారు. వినాయకుడి దగ్గర పార్వతి, శివుడి పాటలు పెట్టాలని అన్నారు.కనీసం గణేశ్ వాహనం ఎలుక గురించి పాడిన అభ్యంతరం లేదని ఎమ్మెల్యే సంజయ్ చెప్పుకొచ్చారు. రాజకీయ నేతల పాటలు పెడితే పోలీసులు జోక్యం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. దేవుడి పాటల విషయంలో రాజకీయాలు వద్దని చెప్పారు. 'నేను రేవంత్‌రెడ్డితో కలిసి పని చేస్తున్నా.. అంత మాత్రానా జై రేవంత్‌రెడ్డి' అని అనాల్సిన పని లేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

గణేశ్ నిమజ్జనం సక్సెస్.. పోలీసులతో కలిసి డ్యాన్స్ చేసిన సీపీ సజ్జనార్



హైదరాబాద్ :హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తును విజయవంతంగా నిర్వహించడంతో పోలీసు యంత్రాం గం ఊపిరి పీల్చుకుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తన సిబ్బందితో కలిసి సంబరాలు జరుపుకున్నారు. నిమజ్జన ప్రక్రియ ముగిసిన అనంతరం, తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ కింద పోలీసు సిబ్బందితో కలిసి సీపీ సజ్జనార్ నృత్యం చేశారు. 'ది ప్యారడైజ్' చిత్రంలోని 'ఆయా షేర్' పాటకు ఆయన చిందులేశారు. గత కొన్ని రోజులుగా విధుల్లో నిమగ్నమై అప్రమత్తంగా ఉన్న పోలీసులు, నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి కావడంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉన్నతాధికారి స్వయంగా వారితో కలవడంతో సిబ్బందిలో ఉత్సాహం రెట్టింపైంది.మరోవైపు, నగరంలో నిమజ్జన క్రతువు ముగియడంతో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలను ఎత్తివేశారు. సచివాలయం పరిసర ప్రాంతాలైన ట్యాంక్‌బండ్, లిబర్టీ, అసెంబ్లీ మార్గాల్లో వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుంది.

తెలంగాణలో డిగ్రీ విద్యకు గడ్డుకాలం.. ఐదేళ్లలో 335 కాలేజీల క్లోజ్!

హైదరాబాద్ :ఈ ఏడాది 56 కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా నమోదు కాని వైనం ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడమే కారణమంటున్న యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.2,000 కోట్లు బకాయిలు ఉన్నాయని ఆరోపణ వరుసగా మూడేళ్లు 25 శాతం సీట్లయినా నిండకపోతే కాలేజీలు మూతపడే ప్రమాదం తెలంగాణలో ప్రైవేటు డిగ్రీ విద్య తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. విద్యార్థుల నుంచి ఆదరణ తగ్గడం, ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడటంతో ఏటా పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడుతున్నాయి. గత ఐదేళ్ల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 335 ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు తాళాలు పడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. 2021లో 1,100గా ఉన్న మొత్తం డిగ్రీ కాలేజీల సంఖ్య, ప్రస్తుతం 783కి పడిపోయింది.తాజాగా ముగిసిన మూడు విడతల 'దోస్త్' కౌన్సెలింగ్ తర్వాత కూడా సగానికి పైగా సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది 9 జిల్లాల పరిధిలోని 56 కాలేజీల్లో మొత్తం 16,460 సీట్లు ఉండగా, ఒక్క అడ్మిషన్ కూడా నమోదు కాలేదు. నిబంధనల ప్రకారం, వరుసగా మూడేళ్లపాటు 25 శాతం సీట్లు భర్తీ కాని కాలేజీల



గుర్తింపును రద్దు చేస్తారు. దీంతో ఈ విద్యా సంవత్సరంలో మరో 50కి పైగా కాలేజీలు మూతపడే ప్రమాదం ఏర్పడింది. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో ప్రముఖంగా ఉన్న 4 దశాబ్దాల చరిత్ర గల నీలగిరి డిగ్రీ కాలేజీ సైతం గతేడాది మూతపడింది.ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోవడమే ఈ దుస్థితికి కారణమని ప్రైవేటు డిగ్రీ కాలేజీల యాజమాన్యాల సంఘం ఆరోపిస్తోంది. ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులకు ఇస్తున్న ప్రాధాన్యం డిగ్రీకి ఇవ్వడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద తమకు దాదాపు రూ.2,000 కోట్లు రావాల్సి ఉందని సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతోనే కాలేజీలను మూసివేయాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, గురువారం నుంచి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో, విద్యార్థులు నేరుగా కాలేజీల్లో చేరేందుకు అవకాశం కల్పించారు.

రైతుబంధుపై ప్రభుత్వాన్ని తప్పుబట్టిన కేటీఆర్



హైదరాబాద్ :రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు

హామీలు అమలు కాలేదని ఆరోపణ

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా

సెప్టెంబర్ 28 నుంచి పట్టభద్రుల ఓటరు నమోదుకు

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు.తెలంగాణ భవన్‌లో శనివారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అన్నారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలన్నీ అమలు చేస్తా మని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చ లేదని విమర్శించారు.ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అన్నారు. కానీ పరిస్థితి 'అన్న వస్త్రానికి పోతే ఉన్న వస్త్రం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు.2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి చేపట్టే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

సభలో మంత్రి పొంగులేటిని నిలదీసిన మహిళలు



జనగామ : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కి జనగామ జిల్లా కేంద్రంలో మహిళల నుంచి నిరసన వ్యక్తమయ్యింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేస్తలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం జనగామ ప్రెస్టన్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన సభలో మాట్లాడుతుండగా ఇందిరమ్మ చీరలు కట్టుకున్న మహిళలు ప్రసంగానికి అడ్డుపడ్డారు.బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధే తప్ప తమ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏం లేదని నిలదీశారు. పెన్షన్ 4 వేలు చేస్తానని చెప్పిండ్రు కదా. ఏది అంటూ మంత్రిని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ వాళ్లకే ఇచ్చుకున్నారు. నిజమైన పేదవాళ్లకు ఎవరికి ఇచ్చిండ్రో చూపియ్యండి అంటూ మంత్రిని నిలదీశారు. అన్ని దొంగ మాటలు చెప్తున్నారు. అంటూ మంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రూ. 500 లకే గ్యాస్ అన్నారు. ఇప్పుడు వెయ్యి రూపాయలు చేసిండ్రు. 500 కు గ్యాస్ ఎవరికి ఇస్తున్నారో చూపించాలని డిమాండ్ చేశారు. మహిళలు నిలదీస్తుండగా అడ్డుకున్న పోలీసుల పైనా మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి'



చండూరు, సెప్టెంబర్ 26 : చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సబ్బండ వర్గాల మేల్కొల్పు గాత్రం, తెలంగాణ తల్లి వీరనారి, రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి చండూరు పట్టణ కేంద్రంలో పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ట్యాంకుబండ్ పై ఐలమ్మ వంద అడుగుల విగ్రహాన్ని పెట్టాలన్నారు. రాబోయే రోజుల్లో చాకలి ఐలమ్మ చిత్రాలు పంచడం, ప్రతిమలు ఇవ్వడం, ఐలమ్మ పురస్కారాలు, అవార్డులు ఇవ్వడం జరుగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, భూతరాజు దేవదాసు, ఐతరాజు మల్లేష్, భూతరాజు శ్రీహరి, భూతరాజు నరేష్, భూతరాజు యాదగిరి, భూతరాజు పాండు, భూతరాజు వెంకన్న, భూతరాజు శేఖర్, నలపరాజు శంకర్, కొండమీది లవకుమార్, ఏలే చంద్రశేఖర్ జన్ను గంగిశెట్టి ప్రకాష్, జాంగిర్ పాల్గొన్నారు.

పెద్దాసుపత్రుల్లో రోగుల కష్టాలు - రాత్రుల్లో చుక్కలు చూపిస్తున్న వైద్యులు

హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ఓ గర్భిణికి అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో వెంటనే నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ఆమెను అత్యవసర విభాగంలో చేర్చారు. నొప్పులతో అవస్థలు పడుతోందని ఆమె కుటుంబ సభ్యులు వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. అయితే సమాచారమిచ్చి 45 నిమిషాలు గడుస్తున్నా, వారి నుంచి ఎలాంటి స్పందనా లేదు. అక్కడి వైద్య సిబ్బంది ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు ఆమెను దగ్గరిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్య సిబ్బంది తక్షణం స్పందించింది. వెంటనే చికిత్స చేయడంతో ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. నిలోఫర్‌లోనే ఉంచితే ఆమె పరిస్థితి ఏమయ్యేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.రోగులకు చుక్కలు చూపిస్తున్న వైద్యులు ఈ తరహాలోనే తాజాగా నిమ్స్ ఆస్పత్రిలోని అత్యవసర విభాగంలో చేరిన ఓ రోగికి సేవలందించడంలో ఆలస్యం చేశారు. దీంతో రోగి కుటుంబసభ్యులు వైద్యులను నిలదీశారు. అది వివాదంగా మారి చివరకు పోలీసుల కేసు వరకు వెళ్లింది. గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, పేట్లబుర్జు తరతర ఆస్పత్రుల్లో అర్ధరాత్రి సమయాల్లో వైద్య సేవలు అవసరమైతే రోగులకు చుక్కలు కనిపిస్తున్నాయి. సరైన సమయానికి చికిత్స అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి.అందుబాటులో ఉండని సీనియర్ వైద్యులు సాధారణంగా రాత్రి వేళలో సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో సేవలందించాల్సి ఉంటుంది. అయితే పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీనియర్లపైనే ఈ భారం పడుతోంది. సీనియర్ వైద్యులు జూనియర్లకు ఈ బాధ్యతలప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. ఈ కారణంగా పీజీలు, రెసిడెంట్ వైద్యులపై ఈ పని భారం పడుతోంది. ఈ నేపథ్యంలోనే కొన్నిసార్లు వైద్య సేవల్లో ఏమాత్రం జాప్యం జరిగినా రోగుల కుటుంబీకులు వైద్య సిబ్బందితో వాగ్వా దాలకు దిగుతున్నారు.ఈ నేపథ్యంలోనే పలు ఆస్పత్రుల్లో గొడవలు జరుగుతున్నా యి. ఇలాంటి సమయాల్లో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉంటే సర్దుబా టు చేసే వీలుంటుంది. ఓ వైపు పని ఒత్తిడి, మరోవైపు ఈ తరహా గొడవల కారణంగా విధుల్లో ఉన్న పీజీలు, రెసిడెంట్లు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రభావం రోగుల సేవలపై పడుతోంది. ఆస్పత్రుల్లో రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది, వైద్యుల విధులను పర్యవేక్షించాల్సిన ఆర్ఎంవోలు చాలా మంది సమర్థంగా పని చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా రాత్రి పూట అత్యవసర విభాగాలు, వార్డ్‌లలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనే సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఆపై వారు తగిన చర్యలు తీసుకొని పరిష్కరిస్తారు. అయితే కొందరు రాత్రి 10 గంటలు దాటితే వారి గదుల నుంచి బయటకు రావడం లేదనే విమర్శలూ ఉన్నాయి.చిన్న చిన్న కారణాలతో ప్రాణాలు పోతున్నా



హైదరాబాద్‌లోని పెద్దాసుపత్రులకు రాత్రి సమయాల్లో దాదాపుగా 20 నుంచి 30 వరకు అత్యవసర కేసులు వస్తుంటాయి. రాజధానికి చుట్టుపక్కల జరిగే ప్రమాదాలు, నలువైపుల ఉన్న జిల్లాల నుంచి ఎమర్జెన్సీ కేసులు ఈ ఆస్పత్రులకు రిఫర్ చేస్తుంటారు. ఇలాంటి కేసుల్లో గోల్డెన్ అవర్ (తొలి గంట)లోనే చికిత్సలు అందించాల్సి ఉంటుంది. సేవల్లో జాప్యం, వెంటిలేటర్లు లేకపోవడం వంటి చిన్న చిన్న కారణాల వల్ల కొన్నిసార్లు అంబులెన్సులోనే రోగులు ప్రాణాలు విడుస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..